నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం
18 జూన్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

**పత్తి** పంట సాగు చేసే పొలాలకు కౌలు ధరలు తగ్గగా, మిర్చి సాగు చేసే భూములకు మాత్రం ఈ ఏడాది కూడా గిరాకీ ఏర్పడింది. ఈ ఏడాది మునుపెన్నడూ లేని విధంగా మిర్చి విపరీతంగా, పండటం అనూహ్యంగా ధర రావడం తో రైతుల పంట పండింది. విశేషంగా లాభాలను అర్జించారు. ప్రధానంగా మిర్చి ఎక్కువగా పండించే మండలాల్లో అధిక దిగుబడులు సాధించిన గ్రామాల్లో కౌలు ధరలు విపరీతంగా పెరిగాయి.. కౌలు పొలాలకు భారీగా డిమాండ్ ఏర్పడింది. భూ యాజమాన్యం కూడా కౌలు రేట్లు ఆమాంతంగా పెంచేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో మిర్చి సాగు గణనీయంగా పెరగబోతుంది. ఎక్కువ మంది రైతులు పత్తి కన్నా మిర్చి పైన మక్కువ చూపుతున్నారు. వట్టిచెరుకూరు మండలంలో మిర్చి కౌలు రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఎకరానికి రూ. 60.వేల.పైనే కౌలు రేట్లు పలుకుతున్నాయి. ప్రత్తిపాడు, తాడికొండ, ఫిరంగిపురం, మేడికొండూరు తో పాటు మిర్చి సాగు చేస్తున్న మిర్చి పొలాలకు యమ డిమాండ్ ఏర్పడింది. పల్నాడు జిల్లాలోని అనేక మండలాల్లో రూ. 70. వేలకు పైనే ధర పలుకుతోంది..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# కౌలూ ఘాటే..!

- పెరగనున్న మిర్చి సాగు
- సాగునీటి కాలువల ప్రక్కన మిర్చి సాగు పై రైతుల దృష్టి
- నాసిరకం విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- నకిలీ మందులు వచ్చే ప్రమాదం. తస్మాత్ జాగ్రత్త
- శాస్త్రవేత్తలు సూచనలు పాటించాలి



**గత** ఏడాది మిర్చి పండించిన రైతులకు మిశ్రమంగా లాభాలు రావడంతో ఈ ఏడాది ఉమ్మడి గుంటూరు జిల్లాలో చాలామంది రైతులు పత్తి పంట. విస్తీర్ణం తగ్గించి గత రెండేళ్ల క్రితం మాదిరి గా మిర్చి సాగుపై దృష్టి పెట్టారు. సాగు చేసే పొలాలకు కౌలు ధరలు తగ్గగా, మిర్చి సాగు చేసే భూములకు మాత్రం మంచి డిమాండ్ ఏర్పడింది. ప్రధానంగా మిర్చి ఎక్కువగా పండించే మండలాల్లో అధిక దిగుబడులు సాధించే గ్రామాల్లో కౌలు ధరలు బాగున్నాయి. కాలువల పక్కనే సాగునీటి సమస్య లేని భూములు సాగుకు రైతులకు ఇష్టపడుతున్నారు. పంట చివర్లో కాలువల్లో ప్రవాహం తగ్గితే ఒక ఇంజిన్‌తో నేరుగా పొలంలోకి నీరు పడేలా ఉన్న పొలాలకు ఎక్కువ కౌలు చెల్లించి సాగుకు సిద్ధమవుతున్నారు. కాలువకు దూరంగా ఉంటూ ట్యూబులు, ఇంజిన్లకు ఎక్కువ మొత్తంలో వెచ్చించాల్సి రావడంతోపాటు శ్రమ కూడా ఎక్కువేనని రైతులు చెబుతున్నారు. మిర్చి పంటకు ఆఖరి రెండు తడులు కీలకమైనందున సాగునీటి అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నారు. గతేడాది పంటను కాపాడుకున్నవారికి గరిష్ఠంగా ఎకరానికి రూ.2 లక్షల వరకు లబ్ధి పొందారు. విత్తనం నుంచి కోత పూర్తయ్యే వరకు ఎకరాకు రూ.2.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉంది. ధర ఆశాజనకంగా ఉండటంతో ఇంత మొత్తము పెట్టుబడి పెట్టడానికి కూడా రైతులు వెనుకంజ వేయడం లేదు. . ప్రత్తిపాడు నియోజకవర్గం, పల్నాడు జిల్లాలోని పలు మండలం మండలాల్లో కూడా మిర్చి కౌలు రేట్లు బాగా పెరిగాయి అని వట్టి చెరుకూరు మండలం.కోవెలమూడి ముట్లూరులో అప్పాపురం మిగతా 3వ పేజీలో



## పాఠశాల విద్యలో
# ప్రతిదీ సవాలే!

- సరిగా లేని విధివిధానాలు
- ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న విద్యార్థులు
- స్పష్టత లేని సిలబస్ అమలు
- పెరిగిపోతున్న డ్రాపవుట్

పాఠశాల విద్యలో డ్రాప్ అవుట్స్ విద్యార్థుల సంఖ్య. ఏటా తిరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవటం లేదనే విమర్శలు వస్తున్నాయి. సిలబస్ సక్రమంగా లేకపోవడం కూడా ఒక సవాల్ గా మారింది. ఇప్పటికే పలుచోట్ల ప్రాథమిక పాఠశాలలో మూత పడుతున్నాయి. వీటిని తిరిగి తెరిపించేందుకు కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వైకాపా ప్రభుత్వ పాలనలో కొన్ని పాఠశాలలను నాడు నేడు ప్రోగ్రాం క్రింద అభివృద్ధి చేసింది. ప్రతి ఏటా పదవ తరగతిలోపు బడి మానివేసిన పిల్లల 16 శాతం వరకు ఉంటున్నట్లు చెబుతున్నారు. ప్రతి ఏటా పాఠశాలలో డ్రాపవుట్ బడి పిల్లల సంఖ్యను. తగ్గించేం దుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ప్రయోజనం దక్కలేదని తెలుస్తోంది. ఇందుకోసం కోట్ల రూపాయలు ఖర్చు కూడా చేశారు. 6 నుంచి 8వ తరగతి చదివే పిల్లలు ఒక పేరా ఇంగ్లీష్ వాక్యాలను కూడా చదవలేక పోతున్నారని ఒక సర్వేలో గుర్తించారు. విద్యా శాఖలో ఉన్న అసంబద్ధత విధానాల వల్లే ఈ పరిస్థితి దాపురించిందని చెబుతున్నారు. కొత్తగా అధికారం చేపట్టిన ప్రభుత్వం విద్యా విధానంలో ఎలాంటి మార్పులు తెస్తుందో చూడాలి...

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గత ప్రభుత్వ అసంబద్ధ విధానాల వల్ల రాష్ట్రంలో పాఠశాల విద్య గందరగోళంగా మారింది. హేతుబద్ధీకరణ కారణంగా ప్రాథమిక విద్యలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి.. కొన్నిచోట్ల బడులు మూతపడ్డాయి. ఐదేళ్ల పాలనలో అంతా అస్తవ్యస్తం, సిలబస్ అమలుపై అస్పష్టత, హేతుబద్ధీకరణ, బడుల విలీనాలతో గందరగోళం, ఏటేటా తగ్గిపోతున్న మిగతా 3వ పేజీలో



## శాంతి, సంతోషానికి, త్యాగానికి ప్రతీక బక్రీద్

### వినుకొండ ఈద్గా మైదానంలో ముస్లింలతో కలిసి జీవీ ప్రత్యేక ప్రార్థనలు



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

శాంతి, సంతోషానికి, త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అంటూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. భగవంతుడిపై విశ్వాసం, నిస్వార్థ గుణాణానికి మారుపేరుగా బక్రీద్ పండుగ నిలుస్తుందని అందరూ గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. త్యాగనిరతితోపాటు కోరికలు, మిగతా 3వ పేజీలో

## శ్రీమద్భగవద్గీతపై ప్రవచనం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్‌న్యూస్: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై బండ్లమూడి విజయ లక్ష్మి సౌజన్యంతో సోమవారం భగవద్గీతలోని జ్ఞానవిజ్ఞాన యోగఃపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్మయా మిషన్ బ్రహ్మచారి సువీరానందస్వామి ప్రవచిస్తూ శ్రీకృష్ణ పరమాత్మ అర్జునితో నేను నీకు విజ్ఞానసహితముగా తత్త్వజ్ఞానమును సంపూర్ణముగా తెలిపారన్నారు. వేల కొలది జీవరాశిలో ఎవరో ఒకరు మాత్రము నన్ను గురించి తెలుసుకొనుటకు ప్రయత్నిస్తారన్నారు. అట్లా ప్రయత్నించినవారిలో ఒకానొకరు మాత్రమే నా యథార్థస్వరూపము తెలుస్తుందన్నారని భగవత్ భక్తులకు సువీరానందస్వామి తెలియజేశారు.

## యరపతినేనికి ఘనస్వాగతం పలికిన అభిమానులు కార్యకర్తలు



పిడుగురాళ్ళ మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో గురజాల అసెంబ్లీ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో విజయం సాధించి, గురజాల పీఠం కైవసం చేసుకున్న అనంతరం తొలి సారిగా పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణంలో గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అడుగిడిన సందర్భంగా ఆయనకు తెలుగు తమ్ముళ్ళు, అభిమానులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి స్వాగతం పలికారు. పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఆయనకు గజమాలతో అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు హారతులు పట్టారు. అనంతరం యరపతినేని శ్రీనివాసరావు గంగమ్మ తల్లి దేవాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయంలో, బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యరపతినేని వెంట మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, జనసేన మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, సివిల్ కాంట్రాక్టర్ నూతి నారాయణరావు, ఉన్నం వెంకట్రావు, కర్పూరపు వెంకటేష్, కొక్కెర కొండలు, జుజ్జూరు మురళీ చంద్ర మోహన్, నూతి సూరి బాబు, తదితరులు ఉన్నారు.

# దుగ్గిరాల మండల పరిషత్ అధ్యక్ష పదవి తెలుగుదేశంను! వరించనున్నదా!

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండలం నుండి ఎంపికైన వైసీపీ పార్టీకి చెందిన మండల పరిషత్ అధ్యక్ష పదవికి గండం పడటం ఖాయమనే భావన మండల ప్రజల్లో బలంగా వినబడుతుంది. దుగ్గిరాల ఎంపీపీ పదవిని బిసి క్యాటగిరి నుండి ఎంపికైన విషయం పాఠకులకు విధితమే .ఆ సందర్భంలో దుగ్గిరాల మండలం లోని 18 ఎంపీటీసీ స్థానాలు గాను తెలుగుదేశం పార్టీ నుండి పదిమంది ఎంపీటీసీలు గెలుపొందడం జరిగింది .దుగ్గిరాల మండల అధ్యక్ష పదవి బిసి వర్గమునకు చెందడంతో తెలుగుదేశం పార్టీ నుండి ఎంపికైన తుమ్మపూడి గ్రామానికి చెందిన ఎంపీటీసీ బీసీ కాదని బీసీ సర్టిఫికెట్ను ఇచ్చేందుకు పలు అడ్డంకులను వైసీపీ పార్టీ తెచ్చి పెట్టడంతో ఎంపీపీ పదవి దక్కక పోవడంతోఎట్టకేలకు ఆ పదవిని వైసిపి పార్టీకి చెందిన బిసి అభ్యర్థి పీఠాన్ని కైవసం చేసుకుంది .బీసీ సర్టిఫికెట్ను ఇవ్వరాదంటూ కరకట్ట కమలహాసన్ పలు విధాలుగా అధికారులను మభ్యపెట్టి ప్రలోభే పెట్టి భయపెట్టి కాలయాపన చేసి తిరస్కరించారంటూ తెలుగుదేశం పార్టీ నాయకులతో. కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా గగ్గోలు పెట్టారు . సర్టిఫికెట్ ఇచ్చేందుకు బీసీ వర్గమునకు చెం దలేదని బీసీ వర్గం నుండి ఎంపిక కాలేదని, తిరస్కరణకు గురి చేయడంతో తెలుగుదేశంపార్టీకి ఎంపీటీసీ. సర్టిఫికెట్ కోసం తుది వరకు పోరాడిన ప్రయోజనం లేక చివరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్ళింది .అయినప్పటికీ బీసీ వర్గానికి చెందిన ఎంపీటీసీ కాదనడంతో ఎటకేలకు వైసీపీ పార్టీకి చెందిన బీసీ అభ్యర్థి ఎంపిపి పీఠాన్ని కైవసం చేయడంలో మాజీ ఎమ్మెల్యే పాత్ర కీలకంగా.

మారిందంటూ మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దరిమల అప్పటినుండి ఇప్పటివరకు జరిగిన పరిణామాల నేపథ్యంలో అప్పుడు పదవిని వరించిన బీసీ వైసీపీ పార్టీకి చెందిన బీసీ అభ్యర్థికి పుష్కలంగా మాజీ శాసనసభ్యుల మద్దతు ఉండడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో కూడా వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులకు సర్పంచ్లకు హద్దు అదుపు లేకుండా పోయింది. తదుపరి జరిగిన పరిణామాల నేపథ్యంలో మండలంలోని 18 గ్రామా సర్పంచులు గాను 10 గ్రామాల సర్పంచ్లు పైబడి మాజీ శాసనసభ్యుల నిరంకుశ ధోరణికి విసుకు చెందుతున్నట్లు అప్పట్లో గుప్పుమంది. 2019 ఎన్నికల్లో వైసిపి పార్టీ నుండి పోటీ చేసిన ఆర్కెను గెలిపించేందుకు వెన్నంటి నడిచి గెలుపొందేందుకు అహర్నిశలు కష్టపడి కృషిచేసిన సర్పంచ్లను నాయకులను కార్యకర్తలను చిన్నచూపు చూడడంతోపాటు అనగద్రొక్కడంతోవిసిగి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు .ఈ నేపథ్యంలో వైసిపి పార్టీ దుగ్గిరాల మండలంలో చతికిల బడింది. ఇదే తరుణంలో ఎన్నికలు రావడంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నిర్వహించడంతో పాటు గ్రామాల్లో రచ్చబండ ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకునే తరుణంలో మండలం నుండి అధిక సంఖ్యలో పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపడం జరిగింది .ఆ వెనువెంటనే ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పును ఇవ్వడంతో వైసిపి పార్టీ పూర్తి స్థాయిలో మండలంలో బలహీన పడింది .దీనితోడు మొన్నటి వరకు

దుగ్గిరాల మండలంలో వైసిపి పార్టీ డంకా మోగించడంతో పాటు దళారీలు ఆగడాలు బెడదతో విసిగి చెందిన మండల ప్రజలు తెలుగుదేశం వైపు మొగ్గుచూపి ఎన్నికల్లో దుగ్గిరాల మండలం నుండి. పదివేల పైబడి మెజార్టీని సాధించేందుకు తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి పార్టీ రెక్కలు విరిగి కింద పడింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసిఅధికారాన్ని చేపట్టారు. మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పై పోటీ చేసిన నారా లోకేష్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఈ నేపథ్యంలోనే రానున్న కాలంలో వైసిపి పార్టీకి చెందిన ఎంపీపీ పదవికి గండిపడుతున్నదనే ఊహాగా నాలు మండలంలో శరవేగంగా దూసుకుపో తున్నాయి .దీంతో ఇప్పుడిప్పుడే మండలంలో కదలికలు మొదలైనట్లు గుసగుసలు వినిపిస్తు న్నాయి అంటున్నారు నిన్న మొన్నటి వరకు ఎంపీపీకి అండగా నిలిచిన వైసిపి పార్టీ కార్య కర్తలు నాయకులు సర్పంచులు వెన్నంటి నిలబడక పోవడంతో ఎంపీపీ పదవికి డుమ్మా కొట్టే సమాలోచనలు చేస్తున్నట్లు వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తల నోట వినబడుతుంది .ఏది ఏమైనా రానున్న కాలంలో ఈ పదవిని తెలుగుదేశం పార్టీకి చెందిన బిసి అభ్యర్థి వ రించనున్నట్లుగా ఊహాగానాలు మండలం గ్రామాల్లో జోరందుకుంటున్నాయి. అన్ని కలిసి వస్తే దుగ్గిరాల మండల ఎంపీపీ పదవి తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీటీసీని వరించునున్నట్లుగా వార్తలు గ్రామాల్లో హల్చల్ చేస్తున్నాయి.

# విద్య, ఉద్యోగ సమాచారం




### TSPSC గ్రూప్-1 ప్రిలిమినరీ హాల్ టికెట్లు

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ tspsc.gov.in లో అందుబాటులోకి తీసుకు వచ్చింది. అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 9న ప్రిలిమ్స్ పరీక్ష ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగనున్నది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మార్చి 16 వరకు దరఖాస్తులు స్వీకరించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ కోసం దాదాపు 4.03లక్షల మందికిపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు కేంద్రాల్లోకి అభ్యర్థుల్ని అనుమతిస్తారు. అక్టోబర్ 21 నుంచి మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తారు.

### జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్సర్ 'కీ'

జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 ప్రొవిజనల్ ఆన్సర్ కీ జూన్ 2న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ మద్రాస్) వెలువరించింది. ఈ పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి ప్రశ్నపత్రంతో పాటు ప్రొవిజనల్ కీని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థుల రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ నమోదు చేసి ఈ వివరాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్సర్ కీపై అభ్యంతరాలు లేవనెత్తడానికి జూన్ 3 సాయంత్రం 5 గంటల వరకు సమయం ఇచ్చారు. అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం ఫైనల్ ఆన్సర్‌కీ రూపొందించి, ఫలితాలు వెల్లడిస్తారు.

జూన్ 9వ తేదీన ఫలితాలు...

ఐఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు జూన్ 9వ తేదీన విడుదలవనున్నాయి. ఫలితాల ప్రకటన అనంతరం ఆల్ ఇండియా ర్యాంకులు క్యాటగెరీ వైజ్ వెబ్‌సైట్‌లో



అందుబాటులో ఉంచాతారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష మే 26వ తేదీన ఉదయం పేపర్-1, మధ్యాహ్నం పేపర్-2 మొత్తం రెండు సెషన్లలో రెండు పేపర్లకు పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల నుంచి 40 వేల మంది రాసి ఉంటారని అంచనా. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీలు, ఎన్ఐటీలలో అడ్మిషన్లు లభిస్తాయి.

### ఆర్జీయూకేటీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

బాసర ఆర్జీయూకేటీలో 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. బాసరలోని ఆర్జీయూకేటీలో మొత్తం 1500 సీట్లున్నాయి. పదో తరగతిలో విద్యార్థులు సాధించిన జీపీఏ ఆధారంగా ఈ సీట్లు భర్తీచేస్తారు. ఈ ఏడాది దరఖాస్తు విధానాన్ని ఎస్సెస్సీ బోర్డు సర్వర్‌తో అనుసంధానించారు. దీంతో విద్యార్థి హాల్‌టికెట్ నెంబర్, పేరు వంటి వివరాలు నమోదు చేయగానే ఆటోమెటిక్‌గా ఇతర వివరాలు ప్రత్యక్షమవుతాయి.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.450, ఓసీ, బీసీ విద్యార్థులు రూ.500 దరఖాస్తు ఫీజుగా చెల్లించాలి. వివరాల కోసం www.rgukt.ac. in వెబ్‌సైట్‌ను, 7416305245, 7416058245, 7416929245 హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

### ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల..

ఆంధ్రప్రదేశ్‌లో ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 44,447 మంది విద్యార్థులు ఐసెట్‌కు హాజరయ్యారు. ఇందులో 42,984 మంది అర్హత సాధించారు. 96.71శాతం ఉత్తీర్ణత నమోదైంది.

### డీవైఈఓ కు 1:100 ఎంపిక చేయాలి...

ఏపీలో నిర్వహించిన డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉద్యోగాలకు నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్ష నుంచి మెయిన్స్‌కు ఒక పోస్టుకు 50 బదులు 100 మందిని ఎంపిక చేయాలని ఏపీపీఎస్సీకు వినతి పత్రం ఇచ్చారు.

### యూజీసీ నెట్ జూన్ 18న

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూజీసీ నెట్ జూన్ 2024 పరీక్షను జూన్ 18న నిర్వహిస్తారు. పరీక్షకు 10 రోజుల ముందు అడ్మిట్ కార్డులు విడుదల చేస్తారు. మొత్తం 83 సబ్జెక్టులలో ఈ పరీక్ష నిర్వహించ సున్నారు. ఓఎమ్మార్ ఆధారిత పరీక్ష (పెన్/ పేపర్)ను ఆఫ్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించనున్నారు.

రెండు షిఫ్టుల్లో పరీక్ష ఉంటుంది. 42 సబ్జెక్టులకు ఉదయం సెషన్‌లో పరీక్ష ఉంటుంది. మిగిలిన 41 సబ్జెక్టులకు మధ్యాహ్నం సెషన్‌లో పరీక్ష ఉంటుంది. ఉదయం సెషన్ 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుంది. కాగా ఏటా ఈ పరీక్షను రెండు సార్లు నిర్వహిస్తుంటారు.

ఓఎమ్మార్ పద్ధతిలో పరీక్ష ఉంటుంది. పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. రెండు పేపర్లలో ఆబ్జెక్టివ్ టైప్, మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు మాత్రమే ఉంటాయి. పేపర్-1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు ఉంటాయి. పేపర్ 2లో 100 ప్రశ్నలకు 200 మార్కులు కేటాయించారు. పరీక్ష మొత్తం 3 గంటల వ్యవధి ఉంటుంది. తప్పు సమాధానాలకు నెగెటివ్ మార్కింగ్ ఉండదు. జూనియర్ రిసెర్చి ఫెలోషిప్ అవార్డు, యూనిరర్సిటీలు, అనుబంధ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు, పీహెచ్‌డీ ప్రవేశాలకు యూజీసీ నెట్ సర్టిఫికెట్ ఉపయోగ పడుతుంది.

# శాంతి, సంతోషానికి, త్యాగానికి ప్రతీక బక్రీద్

(మొదటి పేజీ తరువాయి)

స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్‌లో దాగి ఉన్న ప్రధాన పరమార్ధం అని తెలిపారు జీవీ. బక్రీద్ సందర్భంగా వినుకొండ ఈద్గా మైదానంలో ముస్లింలు సామూహిక ప్రార్ధనలు చేశారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఈద్గా మైదానానికి తరలివచ్చిన ముస్లిం సోదరులు అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్లాం బోధకులు బక్రీద్ సందేశం ఇస్తూ మంచి వర్షాలు కురవాలని, ప్రతి ఒక్కరూ పరస్పరం సౌహార్ధతతో మెలగాలని సూచించారు. అనంతరం మాట్లాడిన జీవీ ఆంజనేయులు బక్రీద్ స్ఫూర్తితో వినుకొండ ప్రజలంతా సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈద్గా అభివృద్ధి చేయాలని గతంలో ముస్లిం సోదరలు అనేకసార్లు కోరారని, వారి కోరిక మేరకు తప్పకుండా తనవంతు సహకా రం అందిస్తానని హామీ ఇచ్చారు. కేంద్రంలో ఎన్డీయే, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారం లోకి వచ్చాయని.. కచ్చితంగా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, ఈద్గా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అలానే పెద్ద షాదీఖానా కావాలని ముస్లింలు గతంలో కోరారన్న జీవీ ఎన్‌ఎస్పీ కాలనీలో తప్పనిసరిగా షాదీఖానా నిర్మాణాన్ని చేపడతామన్నారు. రానున్న 2-3 సంవత్సరాల్లో షాదీఖానాను పూర్తి చేసేలా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని చెప్పారు. గుర్రం జాషువా గ్రంథాలయం, టీటీడీ కల్యాణ మండపం, ఎస్సీ, బీసీ భవనాలను కూడా భవిష్యత్తులో కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. ఎన్‌ఎస్పీ మైదానంలో అద్భుతమైన పార్కునూ తీర్చిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో తన గెలుపునకు ముస్లింలు ఎంతో సహకారం అందించారని... వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఈద్‌తో అందరి జీవితాలు ఆనందోత్సాహాలతో నిండాలని... కష్టాలన్నీ తొలగి, కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను వేడుకుంటున్నా అన్నారు జీవీ ఆంజనేయులు ఇంకా రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్,, టిడిపి నాయకులు సౌదగర్ జానీ భాష, గోల్డ్ కరిముల్లా, రియల్ ఎస్టేట్ జానీ, అజీజు ,కొండముట్ల సుభాని డబ్బా సుభాని, ఫరీద్, చికెన్ బాబు, సాహేబా, జిమ్ జాని, షబ్బీర్, పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యలో ప్రతిదీ సవాలే!

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల ప్రవేశాలు, పదిలోపే బడి మానేస్తున్న 16.29% మంది పిల్లలు, ప్రభుత్వ బడులను గాడిన పెట్టడం కొత్త ప్రభుత్వ తక్షణ కర్తవ్యం, హేతుబద్ధీకరణ కారణంగా ప్రాథమిక విద్యలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి..

విద్యార్థులు చదువులోనూ వెనకబడుతున్నారు. 6, 7, 8 తరగతులు చదువుతున్న వారిలో 41.58 శాతం మంది తెలుగులో ఒక పేరానూ చదవలేకపోయినట్లు గత ప్రభుత్వం నిర్వహించిన బేస్‌లైన్ సర్వేలో బహిర్గతమైంది. అసర్ నివేదిక-2022 ప్రకారం మూడో తరగతిలో 24.3% మంది క్యాట్, రెడ్, సన్, న్యూ, ఫ్యాన్ వంటి తేలికైన ఆంగ్ల పదాలూ చదవలేకపోయారు. విద్యార్థులు చదువులో వెనకబడినట్లు సర్వేలు చెబుతున్నా పరీక్షల్లో మాత్రం భారీగా మార్కులు సాధిస్తున్నారు. మార్కులకు పిల్లల సామర్థ్యాలకు సంబంధం లేకుండా పోయింది. బోధనలో సమస్యలు, సిలబస్‌పై అస్పష్టత, హేతుబద్ధీకరణతో ఉపాధ్యాయులు, విద్యార్థుల అవస్థలు ప్రభుత్వ విద్యావ్యవస్థను చిక్కుల్లో పడేశాయి. ఈ పరిస్థితుల్లో పాఠశాల విద్యా వ్యవస్థలో ప్రతి అంశమూ కొత్త ప్రభుత్వానికి సవాలుగా కన్పిస్తోంది.

**ఆంగ్లంలో విద్యార్థుల సన్నద్ధతే ముఖ్యం**

2020-21లో ఉపాధ్యాయుల సన్నద్ధత, విద్యార్థుల సామర్థ్యాలను పట్టించుకోకుండా ఒకేసారి 1-6 తరగతులకు ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేశారు. అప్పటి వరకు తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలోకి మారాల్సి వచ్చింది. ఏటా ఒక్కో తరగతికి అమలు చేస్తూ ప్రస్తుతం పదో తరగతికి వచ్చింది. ప్రస్తుతం బడుల్లో పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయుల్లో ఎక్కువ మంది తెలుగు మాధ్యమంలో చదివి, ఉద్యోగాల్లోకి వచ్చినవారే. వీరు కొన్నేళ్లపాటు తెలుగులోనే పాఠాలు చెప్పారు. వీరికి ముందుగా శిక్షణ ఇచ్చి, వారి సామర్థ్యాలను పెంచిన తర్వాత ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేస్తే బోధన బాగుండేది. కానీ, ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. అవి పెద్దగా ప్రయోజనం ఇవ్వలేదు. ప్రస్తుత పదో తరగతి విద్యార్థులు వచ్చే ఏడాది మార్చిలో పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు. ఆంగ్ల మాధ్యమం అమలును ఎవరూ తప్పుపట్టడం లేదు. అమలు విధానం సమర్థంగా ఉండాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. విద్యార్థులకు సరైన బోధన అందకపోతే ఏ భాషా సక్రమంగా రాకుండా పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విభాషా పాఠ్యపుస్తకాలు ఇచ్చినా 8, 9, 10 తరగతుల్లో సైన్స్, సోషల్ లాంటి థియరీ సబ్జెక్టులు పరీక్షల్లో ఆంగ్లంలో రాయడంపై విద్యార్థులను సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉంది.

పాఠశాల విద్యలో సిలబస్‌పై వైకాపా ప్రభుత్వం అనేక ప్రయోగాలు చేసి.. ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో గందరగోళం సృష్టించింది. 2021-22 వరకు రాష్ట్ర సిలబస్‌ను అమలు చేసిన గత ప్రభుత్వం 2022-23లో ఒక్కసారిగా 8వ తరగతి వరకు సీబీఎస్‌ఈలోకి మార్చింది. ఇప్పుడు ఈ విద్యార్థులు పదో తరగతిలోకి వచ్చారు. రాష్ట్రమంతా రాష్ట్ర బోర్డు పరిధిలోని అన్ని బడుల్లోనూ సీబీఎస్‌ఈ సిలబస్‌నే అమలు చేస్తుండగా.. 2025-26 నుంచి ఇంటర్నేషనల్ బకలారియట్ (ఐబీ) సిలబస్‌ను అమలు చేసేందుకు గత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దీని అధ్యయనం కోసం ఆ సంస్థకు రూ.4.86 కోట్లు చెల్లించింది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఇదే సిలబస్ ఉంటుందో లేదోనన్న సందిగ్ధత నెలకొంది. రాష్ట్రంలో 1000 ప్రభుత్వ పాఠశాలలకు సీబీఎస్‌ఈ అనుమతి ఉంది. వీటికి ఈ బోర్డు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తుంది. కానీ, రాష్ట్ర బోర్డు పరిధిలోనూ సీబీఎస్‌ఈ సిలబస్ అమలు చేస్తూ.. సొంతంగా పరీక్షలు నిర్వహిస్తుంది. సీబీఎస్‌ఈలో పదో తరగతిలో 20% అంతర్గత మార్కులు ఉంటాయి. ఐదు సబ్జెక్టుల విధానం అమలవుతోంది. రాష్ట్ర బోర్డులో సీబీఎస్‌ఈ సిలబస్ చదివినా ఆరు సబ్జెక్టుల విధానం అమలు చేస్తున్నారు. పైగా 100 మార్కులకు పరీక్షలు రాయాల్సి వస్తోంది. ఇది రాష్ట్ర బోర్డు విద్యార్థులకు నష్టం కలిగించనుంది.

**టోఫెల్‌కు పటిష్ఠ చర్యలేవి?**

ప్రభుత్వ పాఠశాలల్లో టోఫెల్ అమలు చేస్తున్నారు. 2024-25లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్, స్మార్ట్ టీవీలు ఉన్నచోటే 3-9 తరగతులకు అమలు చేశారు. ఇవి లేని బడుల్లో విద్యార్థులకు టోఫెల్ బోధన అందలేదు. కంటెంట్ అందించడంలోనూ జాప్యం చేశారు. దీంతో గతేడాది టోఫెల్ మొక్కుబడిగా మారింది.

టోఫెల్‌ను ఆంగ్ల ఉపాధ్యాయులతో బోధించాలి. ఉపాధ్యాయుల కొరత నేపథ్యంలో ఇతర సబ్జెక్టుల ఉపాధ్యాయులతోనూ టోఫెల్ బోధన చేయించారు. కొన్నిచోట్ల తెలుగు భాష ఉపాధ్యాయులతోనూ చెప్పించడంతో ఇది మొక్కుబడి తంతుగా మారింది. విద్యార్థులకు ఆంగ్ల భాష కమ్యూనికేషన్ నైపుణ్యాలు అవసరమే. అయితే వాటిని అందించేందుకు సరైన విధానాలు అమలు చేయాలి. ఆంగ్లం రాయడంతోపాటు మాట్లాడే నైపుణ్యాలు పిల్లలకు అందించాలి. టోఫెల్ కోసమే ఏడాదికి రూ.145 కోట్లకు పైగా ప్రభుత్వం వెచ్చిస్తోంది. బైజూస్ కంటెంట్‌తో 8,9 తరగతుల విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చారు. ఆన్‌లైన్ పాఠాలు వింటున్న విద్యార్థులకు సందేహాలు వస్తే వాటిని నివృత్తి చేసే విధానం లేదు. విద్యార్థులు పాఠశాలకు వచ్చినప్పటి నుంచి తరగతుల్లో పాఠాలు వినడానికే సమయం సరిపోతుంది. రెగ్యులర్ సబ్జెక్టులతోపాటు అదనంగా టోఫెల్ తరగతులు పెట్టారు. బైజూస్ కంటెంట్ ఉన్నా పిల్లలు పూర్తిస్థాయిలో వాడుకోలేక పోతున్నారు. ట్యాబ్‌లు పాడైనా.. స్క్రీన్‌లు పగిలిపోయినా సకాలంలో మరమ్మతులు చేయడం లేదు. ఇతర యూట్యూబ్ వీడియోలు, గేమ్స్ రాకుండా లాక్ చేయడంపైనా అధికారులు దృష్టి సారించాలి.

**తగ్గుతున్న ప్రవేశాలు**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయి. ఏటేటా విద్యార్థుల సంఖ్య పడిపోతోంది. 2018-19లో 39.29 లక్షల మంది విద్యార్థులు ఉండగా.. ఇప్పుడు ఈ సంఖ్య 36.54 లక్షలకు పడిపోయింది. కరోనా సమయంలో విద్యార్థుల సంఖ్య పెరిగినా ఆ తర్వాత పిల్లలు ప్రైవేటుకు వెళ్లిపోయారు. ఒకటో తరగతిలో చేరుతున్న పిల్లల సంఖ్యా తక్కువగానే ఉంటోంది. ఏటా పదో తరగతి పూర్తి చేసి 3 లక్షల మంది వెళ్లిపోతుండగా.. ఈ స్థాయిలో కొత్త ప్రవేశాలు ఉండటం లేదు. 46 పాఠశాలల్లో గతేడాది ఒక్కరూ చేరలేదు. రాష్ట్రంలో 2021-22లో పదో తరగతిలోపు 16.29% మంది పిల్లలు బడి మానేసినట్లు సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు అనుమతుల బోర్డు(పీఏబీ) మినిట్స్‌లో ఇటీవల వెల్లడించింది. డ్రాప్‌ఔట్స్ ప్రాథమికోన్నత స్థాయిలో 1.62 శాతంగా ఉంది. ఏకోపాధ్యాయ పాఠశాలలు రాష్ట్రంలో భారీగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 44వేల పాఠశాలలు ఉంటే వీటిల్లో 11వేల బడులు ఒక్క టీచర్‌తోనే కొనసాగుతున్నాయి. ఇక్కడ 1-5 తరగతులు, 1, 2 తరగతులకు ఒక్కరే బోధన చేస్తున్నారు.

**హేతుబద్ధీకరణ.. విలీనాలు..**

వైకాపా ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ, తరగతుల విలీనాలతో మొత్తం గందరగోళం చేసింది. 3, 4, 5 తరగతుల విద్యార్థులకు సబ్జెక్టు టీచర్ల బోధనంటూ వీటిని కిలోమీటరు దూరంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. ఇలాంటి చోట్ల ప్రాథమిక పాఠశాలల్లో 1, 2 తరగతులే మిగిలాయి. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో కొన్ని ఏకోపాధ్యాయ బడులుగా మారగా.. మరికొన్ని పిల్లలు లేక మూతపడ్డాయి.

3-10 తరగతులు ఉండే ఉన్నత పాఠశాలలో 137 మంది, 6-10 తరగతులున్న బడిలో 92 మందిలోపు పిల్లలు ఉంటే ప్రధానోపాధ్యాయ, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను తొలగించింది. 1-5 తరగతులు ఉండే బడిలో 30 మంది విద్యార్థుల వరకు ఒక్కరే టీచర్‌ను ఇచ్చారు. ఇలా పోస్టుల హేతుబద్ధీకరణను చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## 24 నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి అసెంబ్లీ సమావేశం కానుంది. 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఇవి జరగనున్నాయి. వాస్తవానికి 19 నుంచి సమావేశాలు జరగాల్సి ఉండగా.. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ బక్రీద్ సందర్భంగా సెలవులపై ఉండటంతో అసెంబ్లీ సమావేశాల తేదీల్లో మార్పు చోటుచేసుకుంది. 24న ప్రొటెం స్పీకర్‌ను ఎన్నుకున్న తర్వాత.. నూతనంగా ఎన్నికైన శాసనసభ్యుల ప్రమాణ స్వీకారం జరగనుంది.

## కౌలూ ఘాటే..!

(మొదటి పేజీ తరువాయి)

కాల్వకు సమీపంలో ఉన్న మెట్ట పొలాలు ఎకరం కౌలు రూ.లక్ష పలకటం విశేషంగా చెబుతున్నారు. ఇంత పెద్ద ఎత్తున కౌలు రేట్లు పలకటం ఇదే తొలిసారి.. కాల్వకు.సమీపంలో ఉన్న పొలాలు రూ. 60 వేల నుండి 70 వేలు ఉండగా, కాలువ నుంచి దూరం పెరిగే కొద్దీ కౌలు ధర తగ్గుతోంది. ఇలా ఎకరం కనీసం రూ.50 వేల నుంచి రూ.60వేలు వరకు ధర పలకడం విశేషం. గతంలో గరిష్ఠంగా రూ.55 వేల నుండి రూ.60 వేల వరకు ఏడాదికి కౌలు చెల్లించేవారు. మిర్చికి అనుకూలమైన పొలాలు కావడం, ఒక ఇంజిన్‌తో పొలానికి నీరు అందించే వెసులుబాటు ఉండటంతో ఈ ప్రాంత కౌలు రైతులు మిర్చి సాగు పై మొగ్గుచూపుతున్నారు. ఇదే మండలం ప్రత్తిపాడు, తాడికొండ , మేడికొండూరు మండలాల్లో ఎకరం రూ.50వేల నుంచి రూ.70వేల వరకు కౌలు ధరలు ఉన్నాయి. ఇక్కడ కూడా కాలువ నీరు అందుబాటులో ఉండటం, ఇక్కడ మిర్చి ఎక్కువగా సాగు చేస్తుండటంతో పొలాలకు డిమాండ్ ఉంది. సాగునీరు అందుబాటులో ఉండి కాలువ ప్రక్కనే ఉన్న గ్రామాల్లోని పొలాలకు ఎకరానికి రూ.50వేల నుంచి రూ.60వేల వరకు కూడా కౌలు ధరలు పలుకుతున్నాయి. మిర్చి పండించే పొలాలకు మాత్రమే డిమాండ్ ఉంది. జిల్లాలోని చేబ్రోలు మండలం శుద్ధపల్లి, సెల పాడు గ్రామాల్లో మిర్చి పండే పొలాలు ఇంతకు ముందు ఎకరం రూ.20వేలు కౌలు చెల్లించేవారు. ఇప్పుడు అదే పొలాలకు రూ.25 వేలు నుండి రూ. 30 వేలకు కౌలు ఒప్పందాలు జరుగుతున్నాయి. పెబ్రోలు మండలంలో గుండవరం, గొడవర్రు గ్రామాల పరిధిలో ఎత్తిపోతల పథకాల కింద పొలాలకు సాగునీరు అందుతోంది. ఈ గ్రామాల్లో ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీటి సౌకర్యం ఉన్న మిర్చి పొలాల ఎకరం కౌలు రూ.30వేల వరకు ధర పలుకుతోంది.

జిల్లా లో మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల్లోని, పలు గ్రామాల పరిధిలో ఆయా మేజరు కాలువ కింద ఉన్న ఆయకట్టులో మిర్చి పండే పొలాలకు డిమాండ్ ఎక్కువగా ఉంది. గతంలో ఇక్కడ ఎకరం కౌలు రూ.20వేలలోపు ఉండగా, ఈ ఏడాది ఎకరం రూ.25వేల నుంచి రూ.28వేల వరకు నడుస్తోంది. ఈ మండలంలో ఐటీ ఇంజినీర్లు కొందరు సమూహంగా ఏర్పడి ఎకరం రూ.35 వేల చొప్పున 70 ఎకరాలు తీసుకుని మిర్చి సాగు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉండగా మేడికొండూరు మండలం మందపాడు గ్రామం మిరప సాగుకు ప్రసిద్ధి. ఇక్కడ ఎకరానికి 30 క్వింటాళ్లపైగా దిగుబడి సాధిస్తున్నారు. దీంతో ఇక్కడ కౌలు ధరలు ఎకరం రూ.70వేల వరకు పలుకుతున్నాయి. మంచి నేలలు, అనుకూలమైన వాతావరణం, మేలైన సాగు విధానాల వల్ల దిగుబడులు బాగున్నాయని రైతులు చెబుతున్నారు. గ్రామంలో 1985 తర్వాత మిరప సాగు బాగా పెరిగిందని రైతులు చెబుతున్నారు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా ఎకరం భూమి కౌలు రూ.లక్ష పలకడం విశేషం. మార్కెట్‌లో ఏడాది కాలంగా మిర్చికి మంచి ధరలు లభిస్తుండటంతో సాగునీటి లభ్యత ఉన్న భూములకు డిమాండ్ ఏర్పడింది. ఇప్పుడు రైతులంతా మిర్చి సాగు చేయడానికి ఆసక్తి చూపడం కూడా మరో కారణం.చేబ్రోలు మండలంలో కూడా కొందరు ఐటీ ఇంజినీర్లు కలిసి సమూహంగా ఏర్పడి కొంత పొలాన్ని కౌలుకు తీసుకొని మిర్చి సాగుకుముందుకురావడం గమనార్హం. ఇదిలా ఉండగా గత రెండేళ్ల క్రితం మిర్చికి వైరస్ సోకి పంట దెబ్బతిని పోయి అనేక మంది రైతులు నష్టాలపాలయ్యారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు అధునాత శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వైరస్ నివారణ మందులు కనుగొనడం, గత ఏడాది వీటిని పిచికారీ చేయడంతో మిర్చి పంట విపరీతంగా పండింది. అంతర్జాతీయ మార్కెట్లో మిర్చి ఎగుమతికి డిమాండ్ ఉండటంతో ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. క్వింటా మిర్చి రూ. 25 వేల నుండి రూ. 30 వేల వరకు ధర పలికింది. ఏడాది మిర్చి సాగు చేసే రైతులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. జిల్లాలో కొన్నిచోట్ల కొంతమంది వ్యాపారులు నకిలీ పత్తి , మిర్చి విత్తనాలు ఇప్పటికే విక్రయించినట్లు అధికారుల వద్ద సమాచారం ఉంది. కొన్నిచోట్ల దాడులు నిర్వహించి నకిలీ విత్తనాలను పట్టుకున్న అది తాత్కాలికమే న నీ రైతులు చెబుతున్నారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మిర్చి సాగు చేస్తున్న రైతులు పురుగుమందులు, బయో మందులు వాడే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. మిర్చి పై వాడే మందుల్లో నాణ్యత లేకపోతే రైతులు నట్టేట మునిగి పోయే ప్రమాదం ఉంది.



# ముస్లింల ఆత్మబంధువు చంద్రబాబు

## మొహమ్మద్ నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఎప్పుడు లేని విధంగా మైనార్టీల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం. చట్టసభల్లో మైనార్టీలకు ఉన్నత స్థానం కల్పించి మైనార్టీల ఆత్మబంధువుగా చరిత్రలో చంద్రబాబు నిలిచిపోయారని గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అన్నారు. సోమవారం బక్రీద్ పండుగను పునస్కరించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఉండవల్లిలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిని కలుసుకొని చౌకం కప్పి టోపీ ధరింపజేసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. సందర్భంగా చంద్రబాబు నసిర్ తో మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ముస్లింలు చాలా ఆర్థికంగా వెనకబడ్డారని వీరిని గుర్తించి ప్రభుత్వ పథకాలను చేరువ చేసే విధంగా కృషి చేయాలని మొహమ్మద్ నసిర్ కు సూచించారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రతి పథకం వారి ఇంటి వద్దకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండగ

### ఈద్గాలలో నమాజు ఆచరించిన ముస్లిం సోదరులు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగనిరతికి ప్రతీకైన బక్రీద్ పండగను పెదకాకాని మండల పరిధిలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు సోమవారం తెల్లవారుజామునే ఫరజ్ నమాజ్ తో ప్రారంభమైన బక్రీద్ పండుగ ముస్లిం సోదరులు తమ ఇళ్లలో కుటుంబ సభ్యులతో బంధువులతో కోలాహలంగా జరుపుకున్నారు నిరుపేదలకు వస్త్ర దానం ధనదానం చేసి అన్ని గుణాల కంటే దాన గుణమే గొప్పదని బక్రీద్ పండగ అర్థాన్ని చాటారు పండుగ సందర్భంగా ప్రధాన ఘట్టమైన ఖుర్బానీ ద్వారా పేదలకు మాంసం ఆహారం వితరణగా ఇచ్చారు. హజ్రత్ ఇబ్రహీం త్యాగ నిరతిని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదర సోదరీమణులు నిర్వహించారు త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగని స్ఫూర్తిగా తీసుకుని సమైక్యతను, సమానత్వాన్ని సాధిద్దాం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.








# మంగళగిరి ఈద్గాలో నారా లోకేష్ ప్రత్యేక ప్రార్థనలు

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్**

రాష్ట్రంలో వైసిపి గూండాలు..నేటికి టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడులు చేస్తూ, హత్యలు చేస్తున్నారని ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కోసం చంద్రబాబు ఆదేశాల మేరకు టిడిపి కార్యకర్తలు శాంతియుతంగా ఉంటున్నారని లోకేష్ అన్నారు. మంగళగిరి ఈద్గాలో బక్రీద్ సందర్భంగా మంగళగిరి శాసనసభ్యుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ గంజాయి విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి 100 రోజుల్లో గంజాయి రాష్ట్రంలో అరికట్టాలని పోలీసులకు మంత్రి లోకేష్ ఆదేశాలు జారీ చేశారు. గంజాయి పై తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు హోం మంత్రిని పార్టీ అధ్యక్షుడిని పోలీసు ఉన్నత అధికారులను కలిసి వివరించా నన్నారు. తనను గెలిపించిన మంగళగిరి ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చిన ప్రతి కార్యక్రమం చేసేందుకు ప్రణాళిక రూపొందించుకుంటానని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ నేతలే టీడీపీ నేతలను దాడులు, హత్యలు చేస్తున్నారన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో చిలూవూరులో మైనారిటీ

- వైసిపి దుర్మార్గం.. టిడిపి కార్యకర్తలను పై దాడులు.. హత్యలు..!
- రిషికొండ దోపిడీ బహిర్గతం చేస్తాం..
- వంద రోజుల్లో గంజాయి అరికట్టాలి.
- పోలీసులకు మంత్రి నారా లోకేష్ ఆదేశాలు

సోదరుడిని క్రికెట్ బ్యాట్‌తో కొట్టి చంపింది నిజం కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శాంతియుతంగా ఓర్పుగా ఉండమన్నారనే విషయం గుర్తుంచుకోని దాడులకు దిగలేదని తిరిగి తమపై ఎలా ఆరోపణలు చేస్తారంటు ప్రశ్నించారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయాలనే శాంతియుతంగా ఉన్నామన్నారు. గెలిచి కేవలం 10 రోజులు మాత్రమే అని 10 సంవత్సరాల పాటు ఎమ్మెల్యే ఏం చేశారో చెప్పగలరా అన్నారు. వైజాగ్ రిషికొండ వ్యవహారంపై ముఖ్యమంత్రి అధికారులకు నివేదిక సమర్పించమని కోరారన్నారు. రిషికొండ లాంటివి రాష్ట్రంలో చాలానే జరిగాయి అన్నిటి మీద నివేదిక వచ్చిన అనంతరం ప్రజల ముందు బహిర్గతం చేస్తామన్నారు. లోవిస్తోపాటు మంగళగిరి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందన్ అబద్దయ్య పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**ముస్లిం సోదరులకు యువ నేత నారా లోకేష్ శుభాకాంక్షలు**

**అంజుమన్- యి- హిమాయతుల్ ఇస్లాం ఈద్గాలో లోకేష్ బక్రీద్ ప్రార్థనలు**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సోమ వారం మంగళగిరి అంజుమన్- యి- హిమాయతుల్ ఇస్లాం ఈద్గాను సందర్శించారు. ముస్లింసోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన యువనేత వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈద్గా వద్ద యువనేతకు ఘనస్వాగతం లభించింది. ఇస్లాంలో త్యాగం, దానగుణాలకు ప్రత్యేకమైన స్థానముంది. ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ ఈద్ అల్ అదా (బక్రీద్) సమాన భావన పెంపొందిస్తుందని లోకేష్ అన్నారు. ప్రార్థన అనంతరం లోకేష్ ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి అందరితో ఫోటోలు దిగారు. వారు లోకేష్ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు. ఆయనతోపాటు మంగళగిరి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య పట్టణ కార్యదర్శి షేక్ రియాజ్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# శివాలయంలో మొక్కుబడి చెల్లించుకున్న పెదకాకాని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పొన్నూరు నియోజకవర్గం శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజారిటీ తో గెలుపు పొందాలని శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో పెదకాకాని గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు 101 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్నారు. ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అఖండ మెజారిటీతో గెలుపు పొందిన సందర్భంగా సోమవారం శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మంగళగిరి గ్రామ దేవత పోలేరమ్మ తల్లికి మొక్కు తీర్చుకున్న తెలుగు తమ్ముళ్లు

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గం అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా మంగళగిరి పట్టణ 11వ వార్డులో వెంచేసి ఉన్న మంగళగిరి గ్రామ దేవత పోలేరమ్మ తల్లికి ...అరాచక పాలన పోయి చంద్రన్న పాలన రావాలని పోలేరమ్మ తల్లికి తెలుగు తమ్ముళ్లు మొక్కుకున్నారు. చంద్రన్న పాలన వచ్చిన సందర్భంగా జింక మల్లేశ్వరావు ,108 కొబ్బర కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి కందుల నాగార్జున మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన పోయి చంద్రన్న ప్రజా పాలన వచ్చిన సందర్భంగా ప్రజలందరూ సుఖ



సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, మాజీ కౌన్సిలర్ జంజనం శ్రీనివాసరావు, వాణిజ్య విభాగపు అధ్యక్షులు మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శ్రేష్ఠ, 11, 14 వార్డుల పార్టీ అధ్యక్షులు కార్యంపూడి శివరామ కృష్ణ, కొల్లి వేణు, జింక మల్లేశ్వరావు, పార్టీ నాయకులు నల్లగొర్ల సుధాకర్, అవ్వరు వెంకటేశ్వర్లు, కొప్పుల శివరాం, మానేపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజల ఉసురు పోసుకున్న జగన్‌ను దేవుడే శిక్షించాడు

వినుకొండ,మేజర్‌న్యూస్

ఐదేళ్ల పాలనలో నిత్యం పేదలు,సామాన్య ప్రజల ఉసురు పోసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ లాంటి వారిని దేవుడు కూడా క్షమించడని శాసనసభ్యులు జీవీ ఆంజ నేయులు అన్నారు.పట్టణంలోని కోదండ రామస్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవంలో సోమవారం శాసనస భ్యులు. పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ కమిటీ సభ్యులు దుశాలువతో ఆయన్ని ఘనంగా సత్కరించారు.ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్న సమారాధనను ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 లక్షలమంది పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తానని మోసం చేసిన జగన్ తను మాత్రం రుషికొండలో 500కోట్లకు పైగా ఖర్చు చేసి ఇంద్రభవనం నిర్మించుకున్నారని,తాడేపల్లి ప్యాలెస్‌కు 45 కోట్లు పెట్టి సోకులు చేయించుకున్నారని ఎద్దేవా చేశారు.ఇదే జగన్ చిత్తశుద్దితో పనిచేసి ఉంటే ఆ మొత్తంతో





కనీసం 30 వేలమందికి గృహవసతి సమకూరేదన్నారు.వైసీపీ ప్రభుత్వం హయాంలో పేదల ఇంటికి ఇచ్చిన 1.8లక్షల మొత్తాన్ని ఆధారంగా చేసుకునే తాను ఈ లెక్కలు చెబుతున్నా అన్నారాయన.ప్రజల్ని ఎన్నివిధాలుగా మోసం చేయవచ్చో అన్నివిధాలుగా వంచించడమే కాకుండా తనను ఎందుకు తిరస్కరించారో తెలియడం లేదు,ఆ దేవుడికే తెలియాలి లాంటి డైలాగులు జగన్ ఇకనైనా మానుకుంటే మంచిదన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు వున్నారు.

## ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



రెంటచింతల, మేజర్‌న్యూస్

బక్రీద్ పర్వదినం సందర్భంగా రెంటచింతల మండలంలోని ముస్లిం సోదరులు బక్రీద్ ప్రార్థనలను పెద్దఎత్తున నిర్వహించారు.ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం ఆయన కుమారుడు ఇస్మాయిల్ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు ఈ పండుగను ఘనంగా నిర్వహించారు.రెంటచింతల లో స్థానిక రేగులమాన్యం కాలనీ లో ఈద్గా ప్రాంగణంలో హాజీ షేక్ మహమ్మద్ షఫీ,హాజీ షేక్ ఇలియాస్ మతగురువులు ప్రత్యేక నమాజులు,కులమతాలకు అతీతంగా,సమస్త మానవాళి కోసం దువా లు చేశారు. ఈద్గా ప్రాంగణం ముస్లిం సోదరులతో కిక్కిరిసి పోయింది.హాజీ షేక్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది హజ్ యాత్రికులు బక్రీద్ పండుగ రోజు మక్కాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని,ఇస్లాం సాంప్రదాయం ప్రకారం బక్రీద్ పండుగను పవిత్ర దినంగా భావిస్తారని తెలిపారు. ఈ వేడుకలలో ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు



రెంటచింతల మేజర్ న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక VHPS, MRPS, MSP ఆధ్వర్యంలో దివ్యంగుల పెన్షన్లు 6000 పెంపుకు కృషి చేసిన దివ్యాంగుల ఆత్మ బంధువు మహాజన నేత మంద కృష్ణ మాదిగ దివ్యాంగుల సమస్యలు చెప్పగానే పెద్ద మనస్సుతో తాను ఎప్పుడు పేదల పక్షపాతి అని మరొక్కసారి నిరూపించుకున్న గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి చిత్ర పటాలకు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు MSP పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డిపర్తి శ్రీనివాసరావు మాదిగ ,ఓ థామస్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, కొండలు శ్రీనివాసులు, VHPS నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతల సంబరాలతో పసుపుమయమైన నరసరావుపేట



నరసరావుపేట, మేజర్‌న్యూస్

రెండు దశాబ్దాల తర్వాత గెలుపుతో పేటలో అంబరా న్నంటిన సంబరాలునరసరావుపేటలో తెలుగుదేశం గెలుపుతో ప్రజలు కార్యకర్తలు సంబరాలో మునిగితేలుతున్నారు.నరసరావుపేట పట్టణంలోని ఎన్జీవో కాలనీలో టీడీపీ మహిళల ఆధ్వర్యంలో కోలా టం అత్యంతం అలరించింది. కార్యక్రమానికి ఎమ్మె ల్యే అరవింద బాబును భారీ ర్యాలీగా ఆహ్వానిం చారు.తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రజలు కార్యకర్తలు ఏ స్థాయిలో ఎదురు చూశారో ఈ రోజు జరుగుతున్న సంబరాలు నిదర్శనమని ఆనందబాబు పేర్కొన్నారు.జగన్ రెడ్డి ఐదేళ్ల పాలన పై ప్రజల్లో గూడు కట్టుకున్న వ్యతిరేకత ఒక్కసారిగా బట్టబయలైందన్నారు. ప్రజలకు మేలు చేసే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమేన న్నారు.జగన్ రెడ్డి పేదల ముసుగు తొడుక్కున్న అసలు సిసలైన పెత్తందారుడన్నారు. పేదలకు ఇల్లు కట్టించడం చేతకాదు గాని ఊరుకో ప్యాలెస్ కట్టుకుని తన పెత్తందారి పైత్యాన్ని బయటపెట్టాడని ఎద్దేవా చేశా రు.జగన్ రెడ్డి లాంటి ఫ్యాక్షన్ పెత్తందారులను ప్రజలు ఎన్నటికీ క్షమించబోరని ఇకపై భవిష్యత్తు అంతా తెలుగుదేశం పార్టీతో మాత్రమే అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం బాటలో పరుగులు పెట్టించి పరిపాలన అంటే ఇది అనేలా చేసి చూపిస్తామని అరవింద బాబు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్క పౌరుడికి రక్షణతో పాటు సంక్షేమ పథకాలతో భవిష్యత్తుకు భరోసా కల్పించి తీరుతామని ఎమ్మెల్యే అరవింద బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కపిలవాయి విజయ కుమార్,సింహాద్రి యాదవ్, అడ్వకేట్ దేశి రెడ్డి చిన్నప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కోదండ రామస్వామీ ప్రథమ వార్షికోత్సవం





వినుకొండ మేజర్ న్యూస్

గత రెండు రోజులుగా ఎంతో వైభవంగా జరుగుతున్న శ్రీ కోదండ రామాలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్వామివారి ఉత్సవ మూర్తులకు కలశస్నపన,భక్తులచే అభిషేకములు నిర్వహించటం జరిగింది.ఆలయ కమిటీ వారు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం లో శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పాల్గొన్నారు.వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు జీవిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జీవి అభిషేక,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కమిటీవారి కోరికమీదకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని శాసనసభ్యులు చేతుల మీదుగా ప్రారంభించారు.ఆలయ ఈవో శ్రీ కొల్లి హనుమంతరావు, శివలింగ ప్రసాద్,చైర్మన్ కొల్లిపర సుబ్రహ్మణ్యం శాసనసభ్యుని సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం వేల స్వామివారికి ఊరేగింపు మరియు కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భాగవతుల రవికుమార్,గజవల్లి నాగ పవన్ కుమార్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు,ఆలయ కమిటీ సభ్యులు,విశ్వహిందూ పరిషత్ వివిధ సత్సంగ సభ్యులు, పట్టణ ప్రముఖులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

తెలుగు దేశం పార్టీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసన సభ్యురాలు వంగలపూడి అనితకు రాష్ట్ర హోం శాఖ కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కు నియోజక వర్గ మాదిగ నేతలు, ఉద్యోగుల ఆధ్వర్యములో బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సోమవారం తాలూకా సెంటర్లో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కూచిపూడి. కృపారావు, చిలకా. అగస్టస్ బాబు, బందారు నాగారాజు చిలకా జాన్సన్, గజ్జలపూడి స్టైలాబ్, చిలకా శ్యామ్, గార్నెపూడి సాల్మన్ రాజు, బుల్లా, రామారావు పెద్దింటి శివ నల్లారి కిరణ్, కాంతారావు, బందారు. ఏలియా, గారపాటి. సునీల్, కిరణ కూచిపూడి. కోటీశ్వరరావు, చేపూరి, జయరావు, కోటీ పోతురాజు, దర్శిదాస్ తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీలకు అండగా నిలుస్తా: ఎమ్మెల్యే అరవింద్ బాబు

నరసరావుపేట, మేజర్‌న్యూస్

సమాజానికి అంగన్వాడీ కార్యకర్తలు చేసే సేవ అనిర్వచనీయమని నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.నరసరావుపేట పట్టణంలోని భువన చంద్ర టౌన్ హాల్లో అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు,డా??అమూల్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.గతంలో వేతనాలు పెంచాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు కోరితే కనీసం వారి వినతుల్ని పట్టించుకోకపోగా..లాఠీలతో కుళ్లబొడిచిన ఘనత జగన్ రెడ్డిదన్నారు.కనీసం పోరాటం చేయడానికి కూడా వీల్లేకుండా అణచివేసేందుకు ప్రయత్నించారన్నారు.కానీ,ఇప్పుడు ప్రభుత్వం మారింది,పరిస్థితి మారింది. ప్రతి ఒక్కరిక న్యాయం జరగబోతోందని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామన్నారు.వేతనాల పెంపు సహా అన్ని డిమాండ్లను పరిష్కరించేలా ముఖ్యమంత్రి చంద్రబాబును ఒప్పిస్తామన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం పంచాయతీల నిధులు కూడా దారి మళ్లించి వ్యవస్థల్ని నిర్వీర్యం చేశారు.వ్యవస్థల్ని దుర్లభం చేశారు.ప్రజల్ని



అణచివేయడమే ధ్యేయంగా అడుగులు వేస్తూ వచ్చారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా ఛిన్నాభిన్నం చేశఆడని మండిపడ్డారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ..ఆర్థికంగా దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నామన్నారు. విద్య,వైద్య రంగాలను సమూలంగా ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించే బాధ్యత తీసుకుంటామన్నారు.ప్రజల కోసం నిత్యం పని చేసే అంగన్వాడీలను ఆదుకునే బాధ్యత నేను తీసుకుంటానని ఎమ్మెల్యే డా??చదలవాడ హామీ ఇచ్చారు. డా??అమూల్య మాట్లాడుతూ...రెండు దశాబ్దాల తర్వాత నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేశాం.ఈ గెలుపు కోసం కష్టబడిన ప్రతి కార్యకర్తకు,ఓట్లేసి దీవించిన ప్రజలకు

- కరోనా సమయంలో అంగన్వాడీల కష్టం మరువలేనిది
- ప్రతి అంగన్వాడీ కార్యకర్త సమస్యా పరిష్కరించి తీరుతాం
- చిరుద్యోగులకు ఎప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే డా??చదలవాడ హామీ

నిత్యం అందుబాటులో ఉండి వారి రుణం తీర్చుకుంటామన్నారు. జీతాల కోసం అంగన్వాడీలు చేసిన పోరాటాని త్వరలోనే న్యాయం చేసి తీరుతామన్నారు. అంగన్వాడీలు సహా ప్రతి చిరుద్యోగి సమస్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిష్కారం చూపిస్తారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల వారి జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకు తోడుగా ఉంటామన్నారు.ఎలాంటి సమస్య వచ్చినా,ఏ క్షణంలో అయినా ఇంటికి వచ్చి అయినా సమస్య చెప్పుకోవచ్చునన్నారు.జగన్ రెడ్డి అనే నియంత పాలన పోయింది. ప్రజాస్వామ్య పాలన వచ్చిందని,ఇక్కడ ప్రజల అభీష్టం మేరకే పాలకులు నడుచుకుంటారని డా??అమూల్య హామీ ఇచ్చారు.


## త్యాగానికి ప్రతీక బక్రీద్



మాచవరం, మేజర్‌న్యూస్

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాచవరం మండలంలోని తురకపాలెం, పిన్నెల్లి, గంగిరెడ్డిపాలెం, పిల్లోట్ల, మాచవరం పలు గ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీదు పండుగ ఈద్గా దగ్గరకెళ్ళి నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. ప్రవక్త హజ్రిల్ ఇబ్రహీం ఆయన కుమారుడు ఇస్మాయిల్ చేసిన త్యాగానికి ప్రతీకగా ఈ బక్రీద్ పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందని ముస్లిం పెద్ద లు తెలిపారు . ఈద్గా దగ్గర మతగు రువులు ప్రత్యేక నమాజులు చేశారు. ముస్లిం సోదరులు ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## బక్రీద్ ప్రార్థనల్లో ఎమ్మెల్యే అరవింద బాబు



నరసరావుపేట మేజర్ న్యూస్

బిత్యాగ నిరతికి నిలువెత్తు నిదర్శనం బక్రీద్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు.బక్రీద్ సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో మైనార్టీ సోదరులతో కలిసి పాల్గొన్నారు. ప్రార్థనల్లో పాల్గొనేందుకు వచ్చిన ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించారు.త్యాగం,పేదల పట్ల కరుణకు చిహ్నంగా నిర్వహించుకునే బక్రీద్ వేడుకలో పాల్గొనటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పేదల పట్ల దయతో ఉన్న వారికి అల్లా ఎప్పుడూ అండగా ఉంటారని, ప్రజల కోసం ఆలోచిస్తూ వారికి అండగా నిలవడానికి ప్రతిక్షణం చిత్తశుద్ధితో పని చేస్తానని ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కపిలవాయ విజయ్ కుమార్, లాయర్ చిన్నపరెడ్డి ,మీరవాలి,మన్నన్ షరీఫ్,మీరవాలి,బడే బాబు,మాబు తది తరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణం లోని ఏఐటీయూసీ ఆఫీసు నందు సోమవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్దించాలని అన్నారు.జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వివిధ రకాల పథకాలు అమల్లో ఉన్నాయని,2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నవరత్నాల పేరుతో అవన్నీ తొలగించేసి కార్మికులను మోసం చేశాడన్నారు. ఇసుక పాలసీ అంటూ ఇసుక వ్యాపారం మొదలుపెట్టి ఇసుక కొరత సృష్టించి కార్మికుల ఆకలి చావులకు అప్పులకు కారకుడు అయ్యాడు.సంక్షేమ బోర్డుపై కన్ను పడి బోర్డులోని నిధులను విడతల వారీగా 1600 కోట్లు తీసుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నవరత్నాలకు ఆ నిధులను వాడుకున్నారు.బోర్డులోని సభ్యులకు క్లయము





చెల్లించకుండా కార్మికులను తిప్పలు పెడుతున్నారు. కార్మికులు పని ప్రదేశంలో ప్రమాదం జరిగి ఆసుపత్రి పాలైన,చనిపోయిన,లేదా సహజ మరణం పొందిన పట్టించుకునే నాథుడు లేడన్నారు.అలాగే దేశవ్యాప్తంగా ఒకే తరహాలో భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని కొత్త ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పున ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విన్నవించు కుంటున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, సోమవరపు దావీదు,షేక్ మస్తాన్,రాయబారం వందనం, కొప్పెరపు మల్లికార్జున,మరియ బాబు, సామేలు, సుభాని,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిన బక్రీద్ పండుగ విజయోత్సవ వేడుకలు





నరసరావుపేట, మేజర్‌న్యూస్

తురకపాలెం గ్రామంలో గుర్రం పై స్వారీ చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే అరవింద బాబు రెండు దశాబ్దాల తర్వాత నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయడంతో కార్యకర్తలు పండగ వాతావరణం నెలకొంది.నరసరావుపేట మండలం పెద్దతురకాపాలెంలో వేలాది మంది కార్యకర్తల మధ్య ఎమ్మెల్యే అరవింద బాబు ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గుర్రం పై స్వారీ చేసి కార్యకర్తలను ఉర్రూతలూగించారు.అనంతరం బక్రీద్ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.మెరుగైన సమాజం సాధించాలంటే కులమతాలకు అతీతంగా అందరం కలిసి పని చేయాలన్నారు. నియోజకవర్గాన్ని గోపిరెడ్డి అండ్ కో శాసించినప్పటికీ ఎక్కడ పైసా అభివృద్ధి పని జరగలేదని అన్నారు.వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి అంటే ఏంటో నియోజకవర్గ ప్రజలకు చూపిస్తానని,అభివృద్ధిలో రాష్ట్రంతో పోటీపడేలా నియోజకవర్గాన్ని మార్చి చూపిస్తానని అన్నారు.ప్రజలు ఇచ్చిన అధికారాన్ని గత పాలకులు పెత్తనం చెలాయించడానికి వాడుకున్నారు.కానీ ప్రజలకు సేవ చేయడం అంటే ఎలా ఉంటుందో, ప్రజా పాలకుడు గెలిస్తే జరిగే అభివృద్ధి అందే సంక్షేమం ఏ స్థాయిలో ఉంటుందో వచ్చే ఐదేళ్లపాటు చూపిస్తానని డా??చదలవాడ అన్నారు.రాష్ట్ర అభివృద్ధి నియోజకవర్గ పురోభివృద్ధి తెలుగుదేశం పార్టీతో మాత్రమే సాధ్యమన్నారు.బక్రీద్ పర్వదినాన చాలెంజ్ చేసి చెప్తున్నా నియోజకవర్గంలో అభివృద్ధి తప్ప ఎలాంటి విధ్వంసాలకు తావులేని పరిపాలన చూపిస్తానని ఎమ్మెల్యే డా??చదలవాడ ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాల మహానాడు నూతన కమిటీ నియామకం



వినుకొండ, మేజర్‌న్యూస్

మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముతోటి పౌలు చేతుల మీదుగా సోమవారం నూజెండ్ల మండల కమిటీని నియమించటం జరిగింది. నూజెండ్ల మండల ప్రధాన కార్యదర్శిగా చందారపు వెంకట్,మండల ఉపాధ్యక్షుడిగా రాయపూడి కొండ గురవయ్య ను నియమించడం జరిగినది. ఈ సందర్భంగా నియమితులైన వారు మాట్లాడుతూ మండలం పరిధిలోని ఉన్నటువంటి ప్రతి మాల పల్లెను సందర్శించి మాల మహానాడు కమిటీ ని బలోపేతం చేయుట కొరకై కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు తిరిగి మాల మహానాడు కమిటీని బలోపేతం చేసి అనేక పదవులు ఇంకా భర్తీ చేస్తామని అన్నారు. అందులో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరిని కలుపుకొని ఎక్కడ అనగారిన వర్గాలకు అన్యాయం జరుగుతుందో ఈ మాల మహానాడు కమిటీ వారికి అండగా ఉంటుందని, న్యాయ పోరాటం చేస్తుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడిపూడి ఏసురత్నం,జిల్లా ముఖ్య సలహాదారుడు రుద్రపాటి రాజు, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ ను పరిశీలించిన అధికారులు



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

పట్టణంలోని తాలుకా సెంటర్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను ప్రభుత్వ ఆదేశాల మేరకు మునిసిపల్ కమిష నర్ షమ్మీ, డీఈ, ఏఇ. శానిటరీ ఇన్స్పెక్టర్ కలిసి పరిశీలించారు. అన్న క్యాంటీన్ ను తిరిగి ప్రారంభించడానికి పూర్తి మరమత్తులు చేయాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు. నూతన ప్రభుత్వం వచ్చి నందున అన్న క్యాంటీన్ ప్రారంభం చేయాలని ఇప్పటికే ఏపీ.ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు సిద్ధం చేస్తున్నారు.

## అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి లభించాలి
### - జిలనిమాలిక్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్



నరసరావుపేట, మేజర్‌న్యూస్

పవిత్రమైన బక్రీద్ ఈద్ ముబారక్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాయలసీమ,తెలంగాణ,కోస్తాంధ్ర తెలుగు ప్రజలతో పాటు ముస్లిం సోదరులకు సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జె.ఏ.సి. రాష్ట్ర కన్వీనర్ యస్ కె జిలనిమాలిక్ ఈద్ శుభాకాంక్షలు సోమవారం తెలిపారు.'త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాల'ని, దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు ఈ పండుగను జరుపుకుం టారని. మనవులందరికి అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని ప్రత్యేక ప్రార్ధనల ద్వారా ఆకాంక్షించారు బక్రీద్ ఈద్ ముబారక్ సందర్భంగా నాయబ్ బజార్ పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు వందల సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులు అదే విధంగా 2024 మే 13 వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన అల్లలతో మే నెల 13 వ తేది నుండి ఆ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జూన్ 17 వరకు పోలీస్ బందోబస్తును కొనసాగిస్తూనే వున్నరన్నారు. అలాగే ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ బక్రీద్ ఈద్ శుభాకాంక్షలు.

# ఫీజులపై నియంత్రణ ఏది ?

## - మోత మోగిస్తున్న ప్రైవేట్



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

ఒక పక్క మండుతున్న ఎండలు, మరోపక్క పెరిగిన పాఠశాలల ఫీజులు దడలు పుట్టిస్తున్నాయి. పెరిగిన ఫీజులతో మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్ తలకి ఒదుల అవుతోంది. పాఠశాలలు ప్రారంభమైన నేప థ్యంలో తల్లిదండ్రులకు చదివింపులు మొదల య్యాయి. రాను రాను చదువు భారం అవుతుందని అభిప్రాయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ బడ్జెట్లో ఎక్కువ భాగం చదువుల కోసం, ఆ తర్వాత నిత్యవసర సరుకుల కోసం ఖర్చు పెట్టాల్సి వస్తోంది అన్నారు. ఫీజుల మోత పెరగనుండగా, స్కూల్ బ్యాగు, యూనిఫామ్, కొత్త పుస్తకాలు సరిగ్గా ఉండనే ఉన్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు ఆంగ్ల విద్యపై మోజు పెంచుకున్నారు. ఏ ఆసక్తిని సొమ్ము చేసుకుంటూ ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు భారీగా పెంచుతున్నాయి. యూనిఫాం, బుక్కులు,నోటు పుస్తకాలపై ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు వేస్తున్నారు. ఇవన్నీ తమ వద్ద కొనాలని హుకుం జారీ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ స్కూల్ ప్రభుత్వ నిర్దేశించిన పాఠ్యపుస్తకాలు కాకుండా, వారు రూపొందించిన పాఠ్యపుస్తకార ద్వారా విద్యా బోధన చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధ నలకు పాతర వేస్తున్నారు. చదువుల మోత గురించి ప్రభుత్వాలు, విద్యావేత్తలు, మేధావులు మరింత తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్యలపై విశ్లేషణలు, చర్చలు జరుగుతున్నప్పటికీ పరిష్కారం మార్గం మాత్రం కనుక్కోలేకపోయారు. సీబీఎస్ఈ వారు మార్గదర్శకాలు రూపొందించినప్పటికి, నేనేం అల పాటించిన పాఠశాలలో తక్కువేనని చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజులను తగ్గించాలని, చదువు కొనే విధంగా కాకుండా, చదువుకునే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## భార్య పై భర్త పైశాచిక దాడి



దాచేపల్లి, మేజర్‌న్యూస్

దాచపల్లి నగర పంచాయతీలోని జగన్ కాలని లో నివాసముంటున్న షేక్. షమీమున్నీ వికలాంగురాలు నడికుడికి చెందిన సైదా అనే అతన్ని వివాహం చేసుకుంది . వీరికి ముగ్గురు ఆడపిల్లలు , ఈమె భర్త రోజూ తప్ప త్రాగి పిల్లలను భార్యను చిత్రహిం సలకు గురి చేసి కొట్టడం వారి దగ్గర ఉన్న బంగారం వెండి వస్తువులు బలవంతంగా కొట్టి తీసుకపోయి అమ్ముకొని పూటుగా మద్యం సేవిస్తూ ఉండేవాడు. ఐతే గత నాలుగు సంవత్సరాలుగా భార్య పిల్లలను విడిచిపెట్టి వెళ్లి నిన్న తిరిగి వచ్చి ఆదివారం అర్ధరాత్రి ఎవరు లేని సమయంలో ఇంటికి వచ్చి విచక్షణ రహితంగా క్రింద పడేసి తల పగులగొట్టి పారిపోవడం జరిగింది. ఇట్టి విషయం జరగగానే వందకు కాల్ చెయ్యడం జరిగింది. షి టీమ్ కు కాల్ చెయ్యడం జరిగింది. అర్ధ రాత్రి గురజాల హస్పిటలకు వెళ్లి చికిత్స చేయించుకొని వచ్చాము. కానీ ఇంతవరకు పోలీసులు నిందితుడిని అరెస్టు చెయ్యలేదు అని నాకు అతని వల్ల ప్రాణ హాని ఉంది కావున నా యందు దయ ఉంచి పోలీసులు వెంటనే అరెస్టు చేసి నాకుసత్వరమే న్యాయం చేయాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తుంది.

## బక్రీద్ సందర్భంగా మజ్జిగ పంపిణీ



తాడికొండ, మేజర్‌న్యూస్ : ముస్లిం సోదరుల త్యాగనిరతిని, ధర్మ నిబద్ధతను, దైవ భక్తినీ చాటే పండుగ బక్రీద్. మనకు కలిగిన దానిని సాటివారితో కలిసి పంచుకోవాలని చెప్పే గొప్ప మానవతా వాదాన్ని చాటే బక్రీద్ పండుగను, భక్తి ప్రపత్తులతో జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు తాడికొండ గ్రామంలో రాష్ట్రవాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రార్ధన అనంతరం మజ్జిగ పంపిణీ చేసిన అమరావతి దీక్షా శిబిరం నిర్వాహకులు. బండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ముస్లింలు, హిందువులు సోదరభావంతో కలిసి ఉంటారనే దానికి నిదర్శనంగా ఈ బక్రీద్ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు షేక్ బిలాల్, మక్బూల్, పర్వీజ్, షేక్ రఫీ, అనీషా, ధనేకుల హరిబాబు, కాశంశెట్టి పున్నయ్య, కోలికపూడి రమేష్, ఇమ్మెల అనిల్, కాలిశెట్టి సాంబయ్య, పరిసపోగు లాజరు, కంతేటి అంజయ్య, త్రిపురనేని అప్పారావు, జొన్నలగడ్డ సదా, కందుల రామారావు, పెద్ది తిరుపతిరావు, అధిక సంఖ్యలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## కర్పూరపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గులాబీ పూల వర్షం



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్ : పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఘన విజయం సాధించిన మొట్టమొదటిసారిగా గురజాల నియోజకవర్గం విచ్చేసిన సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ సందర్భంగా కర్పూరపు వెంకటేష్ ఆధ్వర్యంలో డ్రోన్ సహాయంతో ఆకాశం నుంచి గులాబీ పూల వర్షం కురిపించడం మరియు ఎయిర్ బ్లోయర్ సహాయంతో పసుపు పూల వర్షం కురిపిస్తూ వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలను ఎంతో ఆనందపరచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలందరికీ కర్పూరపు వెంకటేష్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్పూరపు వెంకటేష్, దాసరి నాగరాజు, చింతల అజయ్ కుమార్, వీరంకి రామకోటేశ్వరవు, పి.రమణ, శ్రీను, రావెళ్ళ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపా చట్టాన్ని రద్దు చేయాలన్న ప్రజాసంఘాలు



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

ప్రఖ్యాతిగాంచిన రచయిత అరుంధతి రాయిపై బనాయించిన ఉపా కేసులు వెంటనే ఎత్తివేయాలి. 2010లో ఢిల్లీలో జరిగిన ఒక సమావేశంలో పాల్గొని అరుంధతి రాయి ప్రసంగాన్ని తప్పుపడు తూ 14 సంవత్సరాల తర్వాత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ విచారణకు ఆదేశించడం సరైన విధానం కాదు. భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించింది దానిని దృష్టిలో పెట్టుకోకుండా ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభావంతో వారు నియ మించిన గవర్నర్లు, అధికారులు విచ్చలవిడిగా ఉపా చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ ఆదివాసులపై, పౌర హక్కుల, ప్రజా సంఘాలపై, మేధావులపై, తమ రాజకీయ ప్రత్యార్థులపై ఇలా ఈ చట్టాన్ని ఉపయో గించడం తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజలు ప్రజా స్వామ్య వాదులు ఈ చర్యను ఖండించాలని కోరు తున్నామ న్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పరా భం ఎదురైన బిజెపి పార్టీ గుణపాఠం నేర్చుకోకుం డా కూటమి పేరుతో అధికారంలోకి వచ్చి ఈ రక ంగా పౌర ప్రజాస్వామిక హక్కుల్ని అణచడా నికి ప్రయత్నం చేయడాన్ని కూటమిలో ఉన్న భాగస్వా మ్య పార్టీలు కూడా ఖండించాలని, అరుం ధతి రాయిపై బనాయించిన ఉపా కేసును వెనక్కు తీసు కునే లాగా తమ ప్రయత్నం చేయాలని, రాజ్యా ంగ స్ఫూర్తి కొనసాగించాలంటే, ఉపా చట్టం లాంటి నిర్బంధ చట్టాలను రద్దు చేయాలని, ప్రశ్నించే హక్కు రాజ్యాంగం ప్రతీ పౌరుడుకి కల్పించింది, కక్ష సాధింపు చర్యలు మానుకొని ఉపా చట్టాన్ని రద్దు చేయాలని, పౌరుల స్వేచ్ఛను కాపాడాలని పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివా సరావు, ఎం సిపిఐ జిల్లా అధ్యక్షులు ఓర్సు, ఎం సిపిఐ పట్టణ కార్యదర్శి జే కృష్ణా నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.

# గర్భిణీలు, చిన్నారుల్లో పౌష్టికాహారలోప నివారణకు పటిష్ట చర్యలు

-గిరిజన ప్రాంతాల్లో అవసరమైన చోట్ల ఫీడర్ అంబులెన్సులను ప్రవేశపెడతాం
-త్వరలో గిరిజన గర్భిణీ స్త్రీల వసతి గృహాలను ఏర్పాటు చేస్తాం
-అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
-రాష్ట్ర గిరిజన,మహిళా శిశు సంక్షేమశాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి



తుళ్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గర్భిణీలు, చిన్నారులు, గిరిజనులు పౌష్టికాహార లోపం తో ఏఒక్కరూ చనిపోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. ఈమేరకు సోమవారం రాష్ట్ర సచివాలయం మూడవ భవనంలో ఆమె రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గిరిజన మారుమూల ప్రాంతాల్లో రహదారులు సరిగా లేని అంబులెన్సులు వెళ్లడానికి అవకాశం లేని చోట్ల ఫీడర్ అంబులెన్సులను(ద్విచక్ర వాహన)తిరిగి ప్రవేశ పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గత ఐదేళ్ళ కాలంలో మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఎవరికైనా అనారోగ్యం వస్తే వారిని మనుషుల భుజాలపైన లేదా డోలీలపై మోసుకుని రావడం నిత్యం మనం మీడియాలో చూస్తున్నామని అన్నారు.ఇకపై అలాంటి పరిస్థితి లేకుండా ఫీడర్ అంబులెన్సులను అందుబాటులోకి తేవడం జరుగుతుం దన్నారు.గర్భిణీలు,చిన్నారులు లేదా గిరిజన ప్రాంతాల ప్రజలు ఎవరూ పౌష్టికాహార లోపంతో చనిపోకుండా నివారించేందుకు ఈప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఎఎన్ఎంలు అందుబాటులో ఉండేవారని కాని గత ప్రభుత్వం ఆవిధానానికి స్వస్తి చెప్పడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నా రని కావున వారి ఆరోగ్య పరిరక్షణకు 544 ఎఎన్ఎంల ను ఆశ్రమ పాఠశాలల్లో నియమించేందుకు తగిన దస్త్రంపై మంత్రి సంధ్యారాణి తొలి సంతకం చేశారు. గతంలో సాలూరు నియోజకవర్గంలో దేశంలోనే గుర్తింపు పొందిన గిరిజన గర్భిణీల వసతిగృహం ఉండేదని గుర్తు చేశారు. మరలా అలాంటి వసతి గృహాలను వివిధ గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.త్వరలో ఐటిడిఏలు, ఐసిడిఎస్ ప్రాజెక్టులను పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు చర్యలు తీసుకుని తద్వారా ప్రజలకు ముఖ్యంగా గిరిజనులు, మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటా మని మంత్రి సంధారాణి స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదా రులు, పౌష్టికాహార లోప నివారణ వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి వాటిని పూర్తి స్థాయిలో అందు బాటు లోకి తేవడం జరుగుతుందని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొ న్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.గత ఐదేళ్ళ కాలంలో గిరిజనులు, మహిళలు ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా అవసర మైన చర్యలు తీసుకుంటామని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్, డైరెక్టర్ జెవి మురళి,గురుకుల సొసైటి కార్యదర్శి సదా భార్గవి, గిరిజన సంక్షేమశాఖ ఇఎన్సి శ్రీనవాస్,ఎండి జిసిసి సురేశ్ తదితర అధికా రులు మంత్రి సంధ్యారాణికి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలుతెలియజేశారు.ఇంకా ఈకార్యక్రమంలో పలువురు గిరిజన సంక్షేమం,స్త్రీశిశు సంక్షమ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్

## ప్రార్థనల్లో పాల్గొన్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసిర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో సోమవారం గుంటూరు ఊర్దూ హై స్కూల్ మరియు ఆంధ్ర ముస్లిం కాలేజీ ఈద్గాలలో ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ . నసీర్ మాట్లాడుతూ గుంటూరు నగర ప్రజలకు ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.స్వార్థం, అసూయ, రాగద్వే షాలు లేని త్యాగనిరతిని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్యఉద్దేశం అన్నారు.అన్ని గుణాల కన్నా దానగుణమే ఉత్తమమైందని బక్రీద్ సారాంశంను అని తెలియజేసారు.హజ్రత్ ఇబ్రహీం త్యాగ నిరతిని స్మరించు కుంటూ బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటా రన్నారు. అందరూ సోదర భావంతో మెల్లగాలన్నారు. కూటమి ప్రభుత్వని రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన మైనార్టీ వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటు సంక్షేమాభివృద్ధి కల్పిస్తామ న్నారు. తూర్పు నియోజకవర్గంలో నన్ను శాసన సభ్యులుగా అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తు నియో జకవర్గంలో ఎటువంటి సమస్యకైనా అన్ని విధాల ఎప్పుడు అందుబాటులో ఉంటు సహకరిస్తా మన్నారు. నిన్న రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా ఈద్గాలలో వర్షపు నీరు ఆగిపోవడంతో అధికారులను అప్రమత్తం చేయగానే అర్ధరాత్రి అయినా నాతో పాటు ఉండి శుభ్రపరచిన శానిటేషన్ సిబ్బందికి నగరపాలక సంస్థ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నంబూరు సుభాని, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, షేక్ బాబు, మొహమ్మద్ హుస్సేన్, షేక్ ఫారుక్, హనీఫ్,షేక్ రసూల్, గోల్డ్ రఫీ, తెలుగుదేశం మైనార్టీ నాయకులు ముస్లిం సోదరులు కార్యకర్తలు బక్రీద్ పండుగ ప్రార్ధనలో పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే యరపతినేని రాక



దాచేపల్లి మేజర్‌న్యూస్: గురజాల నియోజకవర్గంలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి నాలుగోసారి నియోజక వర్గంలో ఆల్ టైం రికార్డుగా 29,486 ఓట్లతో రికార్డ్ సృష్టించిన గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు నేడు దాచేపల్లి నగర పంచాయతీకి మొట్టమొదటిసారిగా అడుగుపెడుతున్న సందర్భంగా ఉదయం 10:00 గంటలకు దాచేపల్లి టౌన్ లోని ముత్యాలంపాడు రోడ్డు వద్ద గల అమరావతి హొటల్ దగ్గర నుండి, ఆర్ అండ్ బి బంగ్లా సెంటర్ వరకు విజయోత్సవ ర్యాలీలో పాల్గొంటారని,ర్యాలీ అనం తరం నారాయణ పురం లోని ఆర్ అండ్ బి బంగ్లా నందు, మండలంలోని అన్ని గ్రామాలు,టౌన్ లోని అన్ని వార్డులకు చెందిన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలతో గ్రామాల వారీగా, వార్డుల వారీగా సమీక్షా నిర్వహించడం జరుగుతుందని, తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ బెల్లంకొండ బద్రి తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు వేలాదిగా తరలివచ్చి, విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు .

# ప్రజాధనంతో జగన్ ప్యాలెస్ :ఎమ్మెల్యే జీవీ

500కోట్లతో ఋషికొండ ప్యాలస్ - ప్రజలను మోసం చేసిన జగన్కు బుద్ధి చెప్పారు
బాబు ఆధ్వర్యంలో పోలవరం పనులు పరుగులు పెడుతుంది
రాజధాని అభివృద్ధి పూర్తి అవుతుంది - రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేరబోతుంది



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: 500కోట్ల ప్రజాధనంతో ఋషికొండ ప్యాలెస్ నిర్మాణం చేపట్టి జగన్మోహన్‌రెడ్డి ప్రజాధనాన్ని దుర్వి నియోగం చేశారని టిడిపి సీనియర్ నేత వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. సోమవారం టిడిపి కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేశారు కాబట్టే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని అన్నారు. బెంగళూరు,హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో జగన్మోహన్ రెడ్డికి తొమ్మిదిచోట్ల ప్యాలెస్ ఉన్నాయని, 500 కోట్ల ప్రజాధనంతో ఋషికొండలో ప్యాలస్ నిర్మించి ప్రజా ధనాన్ని లూటీ చేశారన్నారు. కోడెల శివప్రసాదరావు నాడు ఫర్నిచర్ తీసుకువెళ్లమని, లేదా ఆ ఖర్చు చెల్లిస్తానని ప్రభుత్వానికి లేఖ రాస్తే పెడచెవిన పెట్టి కక్షపూరితంగా ఆయనను వేధించి బలవన్మరణానికి కారకులు అయ్యా రని, రిషికొండ ప్యాలెస్ నిర్మాణంలో ఫర్నిచర్ కు జగన్‌రెడ్డి 45కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అటువంటి వ్యక్తిపై ఎటువంటి కేసులు పెట్టాలో బదిలీవ్వాలని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని లోటీ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. 30లక్షల మంది పేదలకు ఇల్లు ఇస్తామని వాగ్దానం చేసిన జగన్ రెడ్డి ఐదేళ్లలో ఐదు శాతం కూడా ఇల్లు పూర్తి చేయటం చేతగాని అసమర్ధుడని ఎద్దేవా చేశారు. పేదల ఇంటికి సెంటు భూమి, కోటి రూపాయలతో జగన్ రెడ్డి బాత్ రూమ్ ఎంతటి దుర్మార్గము ప్రజలు గుర్తించారన్నారు. పేదల ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా లబ్ధిదారులను దగా చేశారన్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో లక్షల కోట్ల ప్రజాధనాన్ని తన స్వార్ధానికి దోచుకోవటంతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రాష్ట్ర రాజధాని, పోలవరం, ప్రాజెక్టుల నిర్మాణం అభివృద్ధి లేకుండా లక్షల కోట్లు అప్పులు చేసి అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన దగాకోరు జగన్ రెడ్డి అని విమర్శించారు. ప్రజల ఆకాంక్ష నెరవేరబోతుందని, రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి పూర్తి అవుతుందని, పోలవరం ప్రాజెక్టు పనులు పరుగులెత్తించి చంద్రబాబు నాయుడు సకాలంలో పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వటం జరుగు తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ కాలనీలు వేసి పేదలకు ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, త్రాగునీరు, విద్య, వైద్యం, త్రాగునీటి ప్రాజెక్టులు నిర్మాణానికి ఎన్‌డిఏ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఆ దిశగా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందన్నారు. తాను వినుకొండ నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీలను అంచలంచెలుగా తప్పక నెరవేర్చి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని తెలిపారు. సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కొణిజేటి నాగ శ్రీను రాయల్, బిజెపి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.